

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం


## నిజామాబాద్

గురువారం 13 జూన్ 2024 పేజీలు 8


నిజామాబాద్ జూన్ 12: గత ప్రభుత్వం లక్షల కోట్లు వెచ్చించి గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టింది. గ్రామాల్లో ఈ పథకం కింద ట్యాంకులను నిర్మించి పైపులైన్లు వేసి ఇంటింటా నల్లాలను ఏర్పాటు చేసింది. ఒక్కో మనిషికి కనీసం వంద లీటర్ల నీటిని అందించేందుకు ప్రణాళికలు తయారు చేసింది. కానీ, ఈ పథకం అమలులో క్షేత్ర స్థాయిలో అనేక సమస్యలు వస్తున్నాయి. అనేక చోట్ల నల్లాలను అమర్చలేదు. కొన్ని ప్రాంతాల్లో గ్రామానికి దూరంగా ట్యాంకులను నిర్మించి నివాసాలకు పైపులైన్లు వేయకుండా వదిలేశా రు. పాత పైపులైన్ల ద్వారానే తాగునీరు సరఫరా చేస్తు న్నారు. పైపులైన్ల లీకేజీలు అధికంగా ఉన్నా యి. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో వందశాతం ఇళ్లకు తాగునీరు సరఫరా చేస్తున్నామని గత ప్రభుత్వం ప్రకటించినందున కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదు. జల్ జీవన్ మిషన్ పథకం కింద రాష్ట్రానికి రావాల్సిన ని?ధులను నిలిపివేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకంపై పూర్తి వివరాలను సేకరించి తద్వారా కేంద్రం నుంచి నిధులను రాబట్టుకోవాలనే ఉద్దేశంతో సమగ్ర సర్వేకు పూనుకుంది. ఇందులో భాగంగా జిల్లాలో ఈ నెల 10వ తేదీ నుంచి సర్వే ప్రారంభమైంది. పది రోజుల పాటు నిర్వహించే ఈ ప్రక్రియ కలెక్టర్ నేతృత్వంలో కొనసాగుతోంది. అనంతరం తుది నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపించాలని సర్కారు ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో 281 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 1,34,971 నల్లా కనెక్షన్లు ఉన్నాయని అధికారులు వెల్లడించారు.



# తాగునీరు అందుతోందా?




# తప్పని నిరీక్షణ!

- రేషన్‌కార్డుల కోసం ఎదురుచూపులు
- తొమ్మిదేళ్లుగా రేషన్‌కార్డులు నోచుకోని బీపీఎల్ కుటుంబాలు
- పెండింగ్ దరఖాస్తులు 22 వేలకు పైనే..
- భూపాలపల్లి జిల్లాలో ప్రస్తుతం ఉన్న కార్డులు 1,23,659

నిజామాబాద్ : నిరుపేదల కు నిరీక్షణ తప్పడం లేదు. కొత్త రేషన్‌కార్డుల కోసం ఏళ్లతరబడి ఎదురుచూస్తున్నా మోక్షం కలగడం లేదు. తొమ్మిదేళ్ల క్రితం నిలిచిపోయిన రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ నేటికీ పునరుద్ధరించుకోలేదు. దీంతో దారిద్ర్య రేఖకు దిగువనున్న (బీపీఎల్) కుటుంబాలకు నిరాశే ఎదురవుతోంది. ఆహారభద్రతతోపాటు సంక్షేమ పథకాలకు ఈ కార్డే కీలకం కావడంతో దీనికి ప్రాధాన్యం సంతరించుకుంది. రేషన్‌కార్డులు జారీకాక అనేక కుటుంబాలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నా రు. రైతులు సైతం సర్కారు ఇచ్చే సబ్సిడీకి నోచుకోవ డం లేదు. ఇదే క్రమంలో కొత్త రేషన్‌కార్డులు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇటీవల ప్రకటించడంతో దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాల్లో ఆశలు చిగురించాయి.

# ఆగని ఇసుక మాఫియా

**- అనుమతుల ముసుగులో అడ్డ దారిలో అక్రమ ఇసుక రవాణా**

**- అడుగంటుతున్న భూగర్భ జలాలు - ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఇసుకాసురులు**

**- పట్టించుకోని అధికారులు**



**రుద్రూర్, జూన్ 12 (ప్రజా జ్యోతి ) :** అనుమతుల ముసుగులో అడ్డ దారిలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. పోతంగల్ మండలం నుండి రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్), గ్రామం మీదుగా ప్రతి రోజు రాత్రి , పగలు అనే తేడా లేకుండా ఇసుకను తరలించుకుపోతున్నారు. మార్కెట్లో ఒక్కో ట్రాక్టర్ సుమారు రూ. 5వేలకు పైగానే ధర పలుకుతుండటంతో అధికార పార్టీకి చెందిన కొంత మంది చోటామోటా నాయకులంతా అక్రమ ఇసుక మాఫియా పైనే దృష్టి సారించారు. దీంతో ఈ అక్రమ ఇసుక వ్యాపారం మూడు పూలు, ఆరు కాయాలుగా సాగుతుందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

ఇన్సూరెన్స్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లతో రాత్రి పగలు తేడా మైనర్లతో రాత్రి , పగలు తేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా జరుపుతున్నారని, ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

**- అనుమతుల ముసుగులో అడ్డ దారిలో అక్రమ ఇసుక రవాణా**

అభివృద్ధి పనుల పేరిట అనుమతుల ముసుగులో అడ్డ దారిలో అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.అక్రమ రవాణాకు ఎలాంటి అవరోధాలు లేకుండా ఒక్కో ట్రాక్టర్ చొప్పున అధికారులకు భారీగా ముడుపులు అందజేస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. తెరవెనుక ప్రజా ప్రతినిధులు కూడా అధికారులు ఇసుక మాఫియాకు వెన్నుదన్నుగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైనా ఇసుక మాఫియా పై గట్టి నిఘా ఉంచకపోతే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడే అవకాశం ఉందని, కావున అధికారులు ఇప్పటికైనా మబ్బు నిద్రను వదిలేసి, అక్రమ ఇసుక మాఫియాపై గట్టి నిఘా ఉంచి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేత



**రుద్రూర్, జూన్ 12 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలం కేంద్రంతో పాటు రాణంపల్లి, అక్బర్ నగర్ గ్రామాల్లో గల ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు బుధవారం పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నారోజి గంగారం, ఎంపిడిఓ సురేష్ బాబు, మండల విద్యాధికారిణి శాంతకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఠ/40 ప్రధాన కాలువపై పెరిగిన ముళ్ళ పొదలను తొలగించాలి

**- ఊటుపల్లి గ్రామ రైతులు**



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 12 :-** బోధన్ మండలం ఊటుపల్లి గ్రామం లో గల %ఠ%/40 కెనాల్ పై పెరిగిన తుమ్మ ముళ్ళ పొదలను వెంటనే తొలగించాలని గ్రామ రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.కెనాల్ పై పెరిగిన తుమ్మ ముళ్ళ పొదలు రోడ్డుకు అడ్డంగా ఉండడంతో అటువైపుగా ఉన్న పొలాలకు వెళ్లే గ్రామ రైతులు,మందు సంచులు తీసుకెళ్ళాలన్న ప్రమాదకరంగా మారాయని గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇట్టి విషయమై ముళ్ళ పొదలను ఉపాధిహామీ కూలీలతో తొలగించడానికి ఉపాధిహామీ పథకంలో మంజూరు చేయించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల బాధలను పట్టించుకోవాలని రైతులు కొరారు.

# ప్రైవేటు బడులకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతాం

**- ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి - కలెక్టర్‌తో కలిసి బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**- బడులు ప్రారంభమైన తొలి రోజే విద్యార్థులకు యూనిఫామ్ లు, బుక్స్ పంపిణీ**





**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 12 :** ప్రయివేట్ బడులకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చి దిద్దుతామని బోధన్ నియోజకవర్గ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధనను అందించడంతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను పురస్కరించుకుని బుధవారం బోధన్ పట్టణం రాకాసిపేట్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.విద్యా సంవత్సరం పునః ప్రారంభం అయిన మొదటి రోజునే విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్కులు,ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,విద్యా రంగాన్ని మరింత అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. రేపటి పౌరులైన నేటి విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వ బడులలో అన్ని సదుపాయాలను అందుబాటులోకి తెస్తోందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు సైతం ప్రైవేటుకు దీటుగా మంచి ఫలితాలు సాధిస్తున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ తోడ్పాటును ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుని చక్కగా చదువుకోవాలని హితవు పలికారు. విద్యతోనే ప్రగతి సాధ్యమవుతుందని,కలెక్టర్లుగా, డాక్టర్లుగా,ఇంజనీర్లుగా ఇతరత్ర రంగాలలో స్థిరపడి సమాజానికి సేవలందించడం ద్వారా గుర్తింపు పొందవచ్చని సూచించారు. తల్లిదండ్రుల తరువాత దైవంగా కొలువబడే గురువులు బోధనా వృత్తికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని,విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.మౌలిక సదుపాయాల కల్పన బాధ్యత ప్రభుత్వానిదైతే, చక్కటి ప్రణాళికతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని గుర్తు చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల వంద శాతం ఫలితాల సాధనకై కృషి చేయాలని, ఏ ఒక్క బడిలోనూ ఈ విద్య సంవత్సరంలో పదవ తరగతి వార్షిక ఫలితాల్లో 75 శాతానికి తగ్గకుండా ఉత్తీర్ణత నమోదు చేయాలని ఆకాంక్షించారు.చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు.అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,నాణ్యమైన విద్యా బోధనతో పాటు,అన్ని మౌలిక సదుపాయాలు కలిగిన ప్రభుత్వ బడులలో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు చొరవ చూపాలన్నారు.నేడు గొప్ప,గొప్ప స్థానాలలో కొనసాగుతున్న అనేక మంది ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేశారని గుర్తు చేశారు.జిల్లాలోని 158 ప్రభుత్వ బడులు పది ఫలితాల్లో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయని,103 మంది విద్యార్థిని,విద్యార్థులు 10 గ్రేడ్ పాయింట్లు సాధించారని కలెక్టర్ తెలిపారు.జిల్లా సగటు ఉత్తీర్ణత 93.72 శాతం నమోదయ్యిందని వివరించారు.ఇదే స్ఫూర్తితో ప్రస్తుత విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాల సాధన దిశగా అంకిత భావంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర విద్యాశాఖ సైతం ఉపాధ్యాయులకు బోధనా సామర్థ్యాలను పెంపొందేలా శిక్షణ తరగతులను నిర్వహిస్తోందని అన్నారు.మౌలిక సదుపాయాల మెరుగుదల చర్యలలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో జిల్లాలోని 792 ప్రభుత్వ బడులలో టాయిలెట్స్ నిర్మాణాలు,మంచినీటి వసతి కల్పన వంటి పనులు కొనసాగుతున్నాయని కలెక్టర్ వివరించారు.అంగన్వాడీ కేంద్రాలతో అనుసంధానం ఏర్పరిచి,ఆరేళ్ళు దాటినా బాలబాలికలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.కాగా,ప్రభుత్వ తోడ్పాటుతో జిల్లాలో బడులు పునః ప్రారంభం అయిన మొదటి రోజునే లక్షా 12 వేల మంది విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దుస్తులతో పాటు పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్కులు అందించడం జరుగుతోందని అన్నారు. విద్యార్థులు స్కూల్ యూనిఫామ్ లను కుట్టి ఇచ్చే బాధ్యతలను స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందని, దీనివల్ల మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.వి.దుర్గాప్రసాద్,బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్,రాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణ,ఎం.ఈ.ఓ నాగనాథ్, పాఠశాలప్రధానోపాధ్యాయులు,బాల చంద్రం, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 12 :** విద్యార్థుల భవిష్యత్తును బంగారు మయంగా మలుచుకోవాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని జెడ్పిటిసి మేక విజయ అన్నారు. రెంజల్ మండలంలోని తాడిబిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రేఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, ఏకరూప దుస్తులను అందజేశారు. వేసవికాలం ముగిసిన తర్వాత పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం పాఠశాల ప్రారంభం రోజే పుస్తకాలను మరియు ఏకరూప దుస్తులను అందించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అవరోధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యురాలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రెంజల్ మండలానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రాక



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 12 :** నేడు రెంజల్ మండలానికి బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి రానున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఏకరూప దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## గుర్తింపు పొందని మందులను విక్రయించరాదు



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 12 :** పెస్టిసైడ్స్ షాపుల్లో గుర్తింపు పొందని మందులను విక్రయించరాదని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం రెంజల్ మండలంలోని సాతాపూర్ లోని బి వన్ అగ్రో కెమికల్స్ పర్టిలేజర్ పెస్టిసైడ్ షాపును ఆయన తనిఖీ చేపట్టారు. అందులో ఎఫ్ఎంసి, బేయర్ ,కాడేవా, డౌవ్, అనే మందులు నాగార్జున అగ్రికల్ పెస్టిసైడ్ కంపెనీకి సంబంధించిన ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేకుండా ఎస్సి సైడు వ్యాపారం చేస్తున్నట్లు ఆయన గుర్తించారు. ఆ కంపెనీకి సంబంధించిన పెస్టిసైడ్ మందులను అమ్మకుండా నిలుపుదల చేయాలని నోటీసు అందించినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. సంబంధిత ధృవపత్రాలను సమకూర్చినట్లయితే వాటిని విక్రయించాలన్నారు. సుమారు 8 లక్షల 72, 419 రూపాయల స్టాకును నిలిపివేసినట్లు వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

# తెలుగు భాషా సాహిత్యంలో సినారె రచనలు చిరస్మరణీయం



**సిరికొండ, జూన్ 12 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్:** ప్రముఖ సాహితీవేత్త, కవి, రచయిత, విద్యావేత్త, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సింగిరెడ్డి నారాయణ రెడ్డి 7వ వర్ధంతిని సత్యశోధక్ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మొదటగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య సినారె చిత్రపటానికి పూలమాలనలంకరించి నివాళు లర్పించనైనది. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి బాల్యం నుండి హరి కథలు, జానపదాల పట్ల ఆకర్షితుడైన నారాయణరెడ్డి తెలుగు భాషా సాహిత్యంలో తనదైన ముద్రవేసుకొని తెలంగాణ ప్రాంతానికి కీర్తి ప్రతీష్టలు తెచ్చారని, ఆయన సాహిత్యం చిర స్మరణీయమన్నారు. వివిధ కళాశాలలలో ఆధ్యాపకుడిగా, విశ్వ విద్యాలయాలలో ఆచార్యులుగా పనిచేసి, వివిధ పదవులు, బహుమతులు పొందిన సినారె చలన చిత్ర రంగంలో సైతం ప్రసిద్ధి చెందిన పాటలు ఎన్నో రాశారన్నారు. విశ్వంబర, వేయిపడగలు లాంటి చిరస్మరణీయ రచనలు గావించిన సినారె యువ కవికిశోరాలకే కాకుండా యావత్ తెలుగుజాతి ప్రజలకు ఆదర్శప్రాయుడన్నారు. మహానీయుల జీవిత వృత్తాంతాలను స్ఫూర్తిగా తీసుకొని, జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించి, మంచి సమాజ నిర్మాతలుగా ఎదిగి జాతి గౌరవాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగని మొరం దందా

- మండలంలో మొరం అక్రమ రవాణా ఆగడం లేదు.
- కొందరు అక్రమార్కులు కలిసి ధనార్జనే ధ్యేయంగా
- ప్రకృతి సంపదను కొల్లగొడుతూ అక్రమ దందా జోరుగా సాగిస్తున్నారు
- ప్రభుత్వ భూములే కాకుండా పట్టా భూములను వదలని అక్రమార్కులు
- చిన్నాపుర్ లో అక్రమ మొరం దందాకు అడ్డూ అదుపు లేదు
- పట్టా భూముల్లో తవ్వకాలు అనుమతులు గోరంత తవ్వకాలు కొండంత
- ప్రైవేట్ వెంచర్‌లకు గుట్టు చప్పుడుకాకుండా అమ్మకాలు
- ఒక్కో టిప్పర్‌కు రూ.4వేల చొప్పున విక్రయం
- ప్రభుత్వానికి కట్టాల్సిన రాయల్టీని ఎగ్గొడుతున్న అక్రమార్కులు
- మొరం తవ్వకాల్లో అధికారుల అండదండలు



మామూలుగానే తీసుకుంటున్న సంబంధిత శాఖ ఉన్నతాధికారులు

**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 12:** మండలంలో మొరం అక్రమ రవాణా ఆగడం లేదు.కొందరు నాయకులు అక్రమార్కులు కలిసి ధనార్జనే ధ్యేయంగా ప్రకృతి సంపదను కొల్లగొడుతూ అక్రమ దందా జోరుగా సాగిస్తున్నారు. వీరి అక్రమాలకు అడ్డూ అదుపులేకుండా పోతోంది. ప్రభుత్వ భూములనే కాకుండా పట్టా భూములలో ఉండే మొరం తరలిస్తూ లక్షల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు .అమాయక రైతులను అక్రమార్కులు బుట్టలో వేసుకుని మాయమాటలు చెప్పి వారి పట్టా భూముల్లోనే మొరంను అక్రమంగా తరలిస్తూ ప్రైవేట్‌కు భారీగా అమ్ముకుంటూ ప్రభుత్వానికి కట్టాల్సిన రాయల్టీని ఎగ్గొడుతున్నారు.మాక్లూర్ మండలంలోని చిన్నాపుర్ ,సింగంపల్లి శివారులో గల ప్రభూత్వ భూముల్లో సంబంధిత శాఖల నుంచి గోరంత అనుమతి తీసుకొని కొండంత తవ్వేస్తున్నారు .ప్రభుత్వ బ్రిడ్జి పనులకు అనుమతులు తీసుకొని అక్రమంగా ప్రైవేట్ వెంచర్లకు మొరం తరలిస్తున్నారు.2000 వేల ట్రిప్పులకు అనుమతి తీసుకొని 5000 వేల ట్రిప్పులు అక్రమంగా మోరం తరలించారు.అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతూ గుట్టుగా తరలిస్తున్నారు.స్థానిక రైతులతో పాటు ప్రజలు ఆరోపిస్తున్నారు .మండలాల్లో మారుమూల గ్రామాలు, తండాల్లో ప్రకృతి సంపదను అడ్డగోలుగా అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు అండగా నిలవడం గమనార్హం. పట్టా భూములను వదలని మొరం మాఫియామండలంలో మొరం మాఫియా ప్రభుత్వ భూములను,పట్టా భూములను వదలడం లేదు. మండలంలో ఎటు చూసినా పచ్చని కొండలు,ఎర్రని మొరం గుట్టలు ప్రకృతి సంపదతో సుందరంగా ఉంటుంది.అలాంటి అందాలు ఉన్న మాక్లూర్ మండలంలో తరచూ మొర్రం తవ్వకాలు జరుగుతున్నాయి. మండల పరిధిలో అక్రమార్కులు మొరం దందాలో ఆరితేరుతున్నారు.కన్ను ఎర్రటి మొరం గుట్టలపై పడిందంటే వాటిని తవ్వేదాక వదలిపెట్టరానే ఆరోపణలు ఉన్నాయి.మొరం తవ్వకాలకే సదరు నాయకుడు ప్రత్యేకంగా ఓ జేసీబీలతో పాటు నాలుగైదు టిప్పర్‌లు కొనుగోలు చేసి వాటి ద్వారా విచ్చలవిడిగా మొరన్ని తరలిస్తున్నరానే విమర్శలు ఉన్నాయి.మండల పరిధిలో అక్రమ మొరం తవ్వకాలు జరుపుతుండగా సంబంధితశాఖ అధికారులు 9 టీప్పర్లకు అనుమతులు ఇవ్వగా ఈ టీప్పర్ల స్థానంలో మరో వేరే 9 టీప్పర్లు అక్రమంగా నడుపుతూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో టీప్పరు కి 4 వేల చొప్పున లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు.పట్టించుకోని అధికారులు మండలంలో అరకొర అనుమతులు మైనింగ్ అనుమతులు తీసుకోనీ సదరు వ్యక్తులు మొరం దందాను అడ్డూ అదుపు లేకుండా సాగిస్తున్నారాని విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలోను నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్‌లో రోడ్లు వేసేందుకు చుట్టు పక్కల గ్రామాల్లో తవ్వకాలు జరుపుతూ అక్రమంగా తరలించేవారు.మాక్లూర్ మండల కేంద్ర శివారులోని ప్రభుత్వ రెవెన్యూ భూముల్లోని గుట్టల్లో అక్రమంగా తవ్వకాలు జరిపారు. ప్రస్తుతం రైతుల పట్టా భూముల్లోను ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు జరుపుతున్నా స్థానిక రెవెన్యూ అధికారులు గానీ,మైనింగ్ శాఖ అధికారులు గానీ పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు యథేచ్ఛగా మొరం దందా సాగిస్తున్నారు.అక్రమంగా మొరం తరలిస్తే కఠిన చర్యలుతహాశీల్దార్ మహమ్మద్ షబ్బీర్ బ్రిడ్జి పనుల నిమిత్తం మొరం తవ్వకాలకు అనుమతులు ఇచ్చాం.అక్రమంగా ప్రైవేట్ వెంచర్లకు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మాక్లూర్ తహాశీల్దార్ హెచ్చరించారు.విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం.



# విద్యతోనే విద్యార్థులకు భవిష్యత్తు



**కోటగిరి, జూన్ 12, ప్రజా జ్యోతి.:** విద్యార్థుల భవిష్యత్తును మలుచుకోవాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాసరావు, అన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రైమరీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ దుస్తులను ఐకెపి సంఘ సభ్యులతో కుట్టించడం జరిగిందని ఐకెపి ఎపిఎం బస్వంతరావు అన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలం ముగిసిన తర్వాత మొదటిరోజు పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం పాఠశాల ప్రారంభం రోజే పుస్తకాలను ఏకరూప దుస్తులను అందించడం ఎంతో సంతోషకరమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అవరోధిస్తారన్నారు. పోతంగల్ మండలంలోని ప్రైమరీ స్కూల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కోటగిరి ఎంపీటీసీ కొట్టం మనోహర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర దేశాయ్, స్కూల్ టీచర్లు, ఐకెపి సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు,దుస్తులు పంపిణీ చేసిన జడ్పి చైర్మెన్



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 12** విద్యార్థుల భవిష్యత్తును బంగారు మయంగా మలుచు కోవాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని జడ్పి చైర్మెన్ విఠల్ రావు అన్నారు.మాక్లూర్ మండలం కేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపు ్కాలను, ఏకరూప దుస్తులను అందజేశారు. వేసవికాలం ముగిసిన తర్వాత పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం పాఠశాల ప్రారంభం రోజే పుస్తకాలను మరియు ఏకరూప దుస్తులను అందించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అవరోధిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాస్త ప్రభాకర్,ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు,ఎంపిడిఓ క్రాంతి,కో ఆప్షన్ మెంబర్ కొక హైమద్,ఏపీఎం అనిల్ కుమార్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన డిసిసి కార్యదర్శి



**సిరికొండ జూన్ 12 ప్రజా జ్యోతి శ్రీనివాస్:** మండలంలోని కొండూరు గ్రామవాసి సిరికొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు చెల్లం గంగాధర్ సోదరిమణి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని అదేవిధంగా కొండూరు మాజీ ఎంపీటీసీ మండల ఉపాధ్యక్షులు క్యాష్ పురం రామచందర్ తండ్రి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని బుధవారం బీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి పరామర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు అనంతరం కొండాపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ మనవడు సుమన్ కుమారుడు ఉయ్యాల ఫంక్షన్ కి హాజరై ఆశీర్వదించారు కార్యక్రమంలో సిరికొండ రాజేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ భూక్య సంతోష్ బన్నాజీ రామ్ చందర్ కిషోర్ గౌడ్ జీవన్ నాయక్ మహేందర్ మోజీరం ఎంపీటీసీ చందర్ మాజీ సర్పంచ్ రామచందర్ చెల్లెమ్మ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**(చౌటుప్పల్ జూన్ 12):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లక్కారం లోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల కళాశాల నందు ఖాళీగా ఉన్న పోస్టులకు అవర్లీ బేస్ ఫ్యాకల్టీ కి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ దీప ఒక ప్రకటన లో తెలిపారు. పాఠశాల కళాశాలలో పిజిటి తెలుగు ఒక పోస్టు కలదని దీనికి ఎంఏ తెలుగుతో పాటు బీఈడీ లేదా టిపిటి అర్హత కలిగి ఉండాలని పిజిటి కెమిస్ట్రీ ఒక పోస్టు కలదని దీనికి పీజీ కెమిస్ట్రీ తో పాటు బీఈడీ, పిజిటి మ్యాథమెటిక్స్ ఒక పోస్ట్ కలదు దీనికి పీజీ మ్యాథ్స్ తో పాటు బీఈడీ ఉండాలని టిజిటి హిందీ రెండు పోస్టులకు డిగ్రీ హిందీ తో పాటు బీఈడీ లేదా హెచ్ పి టి అర్హత కలిగి ఉండాలని అన్నారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 15వ తేదీ లోపు దరఖాస్తు చే సు కో వా ల ని దరఖాస్తులను పాం 0ే శా ల లో సమర్పించాలని ఆంగ్ల మాధ్యమం లోనే బోధన చేయాలని అన్నారు.

## పాఠశాల ప్రారంభం రోజు విద్యార్థుల పుస్తకాల అందజేత



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 12 :** మండలంలోని దూపల్లి ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో 2024- 25 సంవత్సరాలుగాను పాఠశాల ప్రారంభ కార్యక్రమాన్ని ఎంపీపీ లోలపు రజని ప్రారంభించారు. బుధవారం ప్రభుత్వ ఉన్నంత పాఠశాలలో వేసవి సెలవులు ముగిసిన తర్వాత తిరిగి పాఠశాల ప్రారంభం కావడంతో తరగతులను ప్రారంభించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యను అభ్యసిస్తే భవిష్యత్తు బంగారు మయంగా మారుతుందన్నారు. ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మొగులాబాయి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిరికొండ గౌడ సంఘం కమిటీ ఎన్నిక



**సిరికొండ, జూన్ 12 ప్రజా జ్యోతి శ్రీనివాస్:** మండల కేంద్రంలో బుధవారం గౌడ సంఘం కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా చేపూరి రాజేందర్ గౌడ్,ఉపాధ్యక్షులుగా అంగూర్ రాజ గణేష్ గౌడ్,కార్యదర్శిగా లక్ష్మీనారాయణ గౌడ్,కోశాధికారి గా రాజాగౌడ్, జాయింట్ కార్యదర్శి గా నాగభూషణం గౌడ్,రామస్వామి గౌడ్,సలహాదారులుగా రాజేందర్ గౌడ్,తాళ్ల రాజాగౌడ్,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులుగా పెంటయ్య గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమపైన నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.వారికి అప్పగించిన బాధ్యతలను తప్పక నెరవేరుస్తామని వారు అన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యం తో చదవాలి



**సిరికొండ, జూన్ 12 ప్రజా జ్యోతి శ్రీనివాస్:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలని, అయితేనే తమ లక్ష్యాన్ని చేరుకుంటారని తహసీల్దార్ రవీందర్ రావు అన్నారు.బుధవారం మండలంలోని రావుట్ల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... పాఠశాల పునః ప్రారంభం అయిందని,విద్యార్థులు శ్రద్ధతో చదవాలని,ప్రభుత్వ పాఠశాలలో అందరూ సమానమే అని,పేద ధనిక,గొప్ప లు తేడాలు లేవని అందుకే ప్రభుత్వం ఏక రూప దుస్తులను అందజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తోట రాజన్న,మాజీ సర్పంచ్ బూదెవ్వరాజన్న,ప్రధాన ఉపాధ్యాయులు బాలయ్య ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.